క్లుప్తంగా

ప్రభుత్వ న్యాయవాదికి సన్మానం



పూల్‌సింగ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

అర్వపల్లి : హైకోర్టు అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాది(రోడ్లు భవనాలశాఖ)గా పని చేస్తున్న మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన న్యాయవాది రమావత్ పూల్‌సింగ్ నాయక్‌ను ఆదివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సన్మానించారు. న్యాయవాదిగా పనిచేస్తూ ఏపీజీగా హైకోర్టుకు వెళ్లిన ఆయనను ఈ సందర్భంగా అభినందించారు.

21న రిటైర్డ్ ఉద్యోగుల ధర్నా

భానుపురి : ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్ల సాధనలో భాగంగా ఈనెల 21న హైదరాబాద్‌లోని బర్కత్‌పుర ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నాకు రిటైర్డ్ ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



తొండ గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆదివారం మాజీ శాసన సభ్యుడు గాదరి కిశోర్ కుమార్ ప్రారంభించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ నెల 21వ తేదీన నల్లగొండలో జరిగే రైతు మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, దూపటి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గొలుసుల మల్లయ్య పాల్గొన్నారు.

మాలమహానాడు జాతీయ అధ్యక్షుడిపై ఫిర్యాదు

చివ్వెంల : ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మంద క్రిష్ణ మాదిగను కొట్టి చంపుతామని బెదిరింపులకు పాల్పడుతూ ప్రకటనలు చేస్తున్న రామ్మూర్తిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొంగల సతీష్, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి కిరణ్ కుమార్, సిరపంగి లింగస్వామి, భాష్పంగు వీరు, మోల్గూరి సునీల్, మొండికత్తి జానకి రాములు, బుచ్చిబాబు, సిరపంగి నవీన్, గోపిచంద్, మనోజ్, సామేల్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నూతనకల్ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను బిక్కుమళ్ల గ్రామస్తులు శనివారం రాత్రి పట్టుకొని పోలీసులకు అప్పగించారు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మద్దెల గణేష్ ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్‌లో శనివారం రాత్రి ఇసుకను తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ విషయమై ఎస్ఐ మహేంద్రనాథ్‌ను వివరణ కోరగా.. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న గణేష్‌పై కేసు నమోదు చేసి విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్లాత్‌మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కృపాకర్



నూతన కార్యవర్గ సభ్యులు

సూర్యాపేట : సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గండూరి కృపాకర్ నాలుగవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఏచూరి ముత్యాలమ్మ గుడి వద్ద గండూరి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సింగిరికొండ ప్రదీప్‌కుమార్, కోశాధికారిగా అనంతుల రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా గుండా మధుసూదన్, సాగిరాజు మధుసూదన్‌రాజు, సయ్యద్ షఫీ, సహాయ కార్యదర్శిగా బొమ్మగాని సైదులు, సంయుక్త కార్యదర్శులుగా తేలుకుంట్ల చంద్రశేఖర్, దాసరి రమేష్, పీఆర్‌ఓగా పావని, యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా గండూరి శంకర్, సింగిరికొండ రవీందర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, ఈగ వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్ వ్యవహరించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నవోదయ స్కూల్‌లో 2007–2008 సంవత్సరం పదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవోదయ స్కూల్ కరస్పాండెంట్ మారం లింగారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాము నాయక్, శ్రీను, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009–2010 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఒకరినొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1995–96 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఒకరినొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



పెన్‌పహాడ్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

సూర్యాపేటటౌన్ : అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన విమర్శించారు. ఆరు గ్యారంటీల మాదిరిగానే రేషన్ కార్డుల వ్యవహారం కూడా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. రేషన్ కార్డుల అర్హుల జాబితా ఏ విధంగా నిర్ణయించారో కూడా తెలవడం లేదని పేర్కొన్నారు. అర్హుల జాబితాను గ్రామసభల్లో, వార్డు సభల్లోనే నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని, కులగణనలో చేసిన ఎంక్వయిరీ ఏమైందని ప్రశ్నించారు. మళ్లీ గ్రామసభలు, వార్డు సభలు పెట్టి దరఖాస్తులు చేసుకోండి అనడం కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపనకు నిదర్శమని తెలిపారు. సంవత్సరం మొత్తం దరఖాస్తులు పెట్టుకొని ప్రజలు విసిగిపోయారని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

చివ్వెంల : రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని చైతన్య యువజన మండలి మండల అధ్యక్షుడు భాష్పంగు సునీల్ అన్నారు. ఆదివారం బి.చందుపట్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య యువజన మండలి నాయకులు కొలిక పంగు వాసు, ఉప్పల మల్లయ్య, వీరబోయిన వెంకన్న, నల్లగొండ లింగయ్య, బన్ని, సన్ని, సిద్ధూ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంల : మాట్లాడుతున్న భాష్పంగు సునీల్

ఎన్నికల హామీల అమలును విస్మరించొద్దు



మాట్లాడుతున్న బిక్కి బుచ్చయ్యగౌడ్

ఆత్మకూర్(ఎస్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గౌడ జనం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బిక్కి బుచ్చయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా గౌడ కులస్తుల జీవన విధానంలో మార్పులు రావడంలేదని అన్నారు. గౌడలు హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు చిత్తలూరి నారాయణ గౌడ్, దంతూరి సోమన్న, జలగం మల్లేష్, గోపా జిల్లా కార్యదర్శి గునగంటి వెంకటేశ్వర్లు, భిక్షం గౌడ్, మద్దెల వెంకన్న గౌడ్, బట్టిపెల్లి మల్లయ్య, సత్యనారాయణ, బిసు రాములు, సైదులు పాల్గొన్నారు.

సామాన్యులకు అండగా సుధాబ్యాంకు




మాట్లాడుతున్న టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట : సామాన్యులకు రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించిన ఘనత సుధా బ్యాంకుదే అని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సుధా బ్యాంకు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన రజతోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సూర్యాపేటలో ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గీయ మీలా సత్యనారాయణ ప్రారంభించిన సుధా కోఆపరేటివ్ బ్యాంకు రాష్ట్రంలో ఏడు బ్రాంచ్‌లను ఏర్పాటు చేసు కొని కోఆపరేటివ్ బ్యాంకులకు ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. తన ప్రాంతానికి సేవ చేయాలనే మంచి ఆలోచనతో నాడు మీలా సత్యనారాయణ సుధా కోఆపరేటివ్ బ్యాంకును ప్రారంభించారని అన్నారు. సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, అన్నదాన మణి శర్మ, రాష్ట్ర కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల రాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మదన గోపాలస్వామి, పెద్దిరెడ్డి రాజా, బోనగిరి భాస్కర్, మీలా సందీప్, కెక్కిరేణి చంద్రశేఖర్, పోనుగోటి నిర్మల, ఏపూరి శ్రావణ్ కుమార్, సుజాత, అంజన్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులు ఐక్యంగా పోరాడాలి

భానుపురి : కార్మిక చట్టాల రద్దుకు ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై కార్మికులు ఐక్యంగా పోరాడాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేటలో ఏఐటీయూసీ ప్రాంతీయ అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షతన టిప్పర్ లారీ డ్రైవర్లు వంద మంది సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ సాధించిన 42 కార్మిక చట్టాలను నరేంద్రమోదీ ప్రభుత్వం సవరణల పేరుతో రద్దు చేసే ప్రయత్నం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, గౌరవ అధ్యక్షుడు చామల అశోక్ కుమార్, ఎండీ జానీమియా, గాలి కృష్ణ, తాళ్ల సైదులు, టిప్పర్ లారీ డ్రైవర్స్ నరేష్, నాగరాజు, లింగస్వామి, యాదగిరి, కృష్ణ, బ్రహ్మాచారి, సైదులు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీనివాసరావు

విద్యార్థి అమరుడు వేణుగోపాల్‌రెడ్డికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : కొండేటి వేణుగోపాల్‌రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అమరవీరుల కుటుంబాల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుసుమ సిద్ధారెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ విద్యార్థి అమరుడు కొండేటి వేణుగోపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా పెన్‌పహాడ్ మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం వేణుగోపాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణ వెంకట్‌రెడ్డి, తెలంగాణ మలిదశ ఉద్యమకారుల వ్యవస్థాపకులు సామ అంజిరెడ్డి, తెలంగాణ మలిదశ ఉద్యకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య, కొత్తగట్టు యాకయ్య, రహిమాన్‌అలీ, గూడ సాయిగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, తెలంగాణ జేఏసీ మహిళా అధ్యక్షురాలు కోతి మధవిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చాంద్‌పాషా, మేకల శ్రీను, జగన్, వీరయ్య, సైదులు, గండమల్ల నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

21నుంచి గ్రామసభలు

నాగారం : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సంబంధించి ఈ నెల 21వ తేదీ నుంచి 24 వరకు మండల వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.మారయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 21న మామిడిపల్లి, నర్సింహుల గూడెం, పేరబోయినగూడెం, శాంతినగర్ గ్రామాల్లో, 22న మాచిరెడ్డిపల్లి, నాగారం, ఫణిగిరి, 23న ఈటూరు, లక్ష్మాపురం, నాగారంబంగ్లా, పసునూర్, 24న డి.కొత్తపల్లి, పస్తాల, వర్ధమానుకోట గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) లో సాంఘిక శాస్త్రం సబ్జెక్ట్‌ను తాత్కాలిక (గెస్ట్) పద్ధతిలో బోధించుటకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాగారం కేజీబీవీలో సాంఘిక శాస్త్రం సబ్జెక్టుకు సంబంధించి గెస్ట్ టీచర్ పోస్టు ఖాళీగా ఉందని, వీరికి రూ.18,000 వేతనం ఇవ్వబడుతుందని అన్నారు. డిగ్రీతోపాటు బీఈడీ అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈ నెల 22వ తేదీలోపు నాగారంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. పీజీ అర్హత గల అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడునని తెలిపారు.

25న సూర్యాపేటలో మెగా ఉద్యోగ మేళా

సూర్యాపేటటౌన్ : ఈ నెల 25న జిల్లా కేంద్రంలో దారోజు జానకిరాములు జ్ఞాపకార్థం తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో డీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ దారోజు భాగ్యరాజు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రం జమ్మిగడ్డలోని న్యూ జనరేషన్ స్కూల్‌లో 100 కంపెనీలతో 3000 ఉద్యోగాల భర్తీకి మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి జరిగే జాబ్ మేళాకు పదవ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువత హాజరుకావచ్చని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు వీరండి ప్రవీణ్ సెల్ నం: 9059751105ను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో వీరండి ప్రవీణ్, మధు, గోపాల కృష్ణ, సందీప్, శివ, ఆకాష్, సిద్ధు, నాగేంద్రచారి, కనకయ్య, గొల్లపూడి గణేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దారోజు భాగ్యరాజు

భారతీయ సంస్కృతి ప్రపంచానికి ఆదర్శం

సూర్యాపేట : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచ దేశాలకే ఆదర్శమని, గౌతమ బుద్ధుని బోధనలను ప్రతి భారతీయుడు అనుసరించాలని సంఘమిత్ర ఎడ్యుకేషనల్ చారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు, బౌద్ధ ఉపాసకులు తల్లమల్ల హసేన్, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు గంపల అంతయ్య, మిరియాల మధు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రైతు బజారులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సూర్యాపేట శాఖ, సంఘ మిత్ర ఎడ్యుకేషనల్ చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో సద్ధామా ఉప్పోత్సవ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్ వసంత సత్యనారాయణ పిళ్లై, డిప్యూటీ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ మెంబర్ బొల్లెద్దు వెంకటరత్నం, న్యాయవాది ఏడిండ్ల అశోక్, పెరుమాళ్ల రాజారావు, చెల్లోజు రమణాచారి, నామా వీరయ్య, నామా నాగయ్య, గుండమల్ల రాజు, ఉబ్బపల్లి బాలయ్య, గంపల నాగమణి, నాగాటి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దాతల చేయూత అభినందనీయం



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : ప్రజలకు రక్షిత మంచినీటిని అందించడం కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మాచారం ఆవాసం గుడిబండ తండాలో అనిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ముదిరెడ్డి గవాస్కర్‌రెడ్డి జ్ఞాపకార్థం తల్లిదండ్రులు ముదిరెడ్డి రంగారెడ్డి–లలితమ్మ, సోదరుడు ముదిరెడ్డి రాజేష్‌రెడ్డిలు రూ. 6లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వూర రామ్మూర్తి, షఫిఉల్లా, శ్రీరాములు, గాయం కర్ణాకర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, అఖిల్, శ్రీకాంత్, శ్రీధర్‌రెడ్డి, వల్దాసు దేవేందర్, ధర్మానాయక్ పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా సీఎంఆర్‌ఎఫ్

భానుపురి : ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం తన నివాసంలో నియోజకవర్గానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రామ్మూర్తి, వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, గట్టు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, అరవింద్ రెడ్డి, ధరావత్ వెంకన్న, కరుణాకర్, తండు శ్రీను, బైరబోయిన శ్రీనివాస్, యాట వెంకన్న, యాట ఉపేందర్, పిల్లల రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.60 వేల విలువైన చెక్కును తాటిపాముల గ్రామంలో లబ్ధిదారుడు ధరావత్ ప్రేమ్‌కుమార్‌కు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాయిని కృష్ణ, కోల రమేష్ గౌడ్, బీసు బయ్యన్న, రామదుర్గా, తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : చెక్కు అందజేస్తున్న నాయకులు

రైతు మహాధర్నాకు పెద్దసంఖ్యలో తరలిరావాలి



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్



మద్దిరాలలో మాట్లాడుతున్న నాయకులు



తుంగతుర్తిలో..

అర్వపల్లి : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 21న జరిగే రైతు మహాధర్నాకు నియోజకవర్గం నుంచి రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కోరారు. మహాధర్నా కార్యక్రమం విజయవంతానికై జాజిరెడ్డిగూడెంలో ఆదివారం బీఆర్ఎస్ మండల సమావేశాన్ని నిర్వహించారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చడం లేదని చెప్పారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తాను పదవిలో లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ తన శక్తి మేర సాయమందిస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యే మహాధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మొరిశెట్టి ఉపేందర్, మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, బొడ్డు రామలింగయ్య, అనిరెడ్డి శేఖర్‌రెడ్డి, కొప్పుల సోమిరెడ్డి, పొట్టిపాక సైదులు, మిర్యాల వెంకన్న, పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, కుంభం నాగరాజు, మెండె సురేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందజేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలుచేయకుండా మోసం చేస్తోందన్నారు. ఈ నెల 21న నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జీలకర్ర చంద్రమౌళి, పాతూరి లింగారెడ్డి, లౌవుడ్యా వెంకన్న, మాజీ ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, అవిలయ్య, రేసు వెంకన్న, సూరారపు రాజు, రావుల వెంకన్న, రావుల సైదులు, శ్రవణ్‌కుమార్, వడ్డాణం మధుసూదన్, మల్యాల నర్సయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 21న నల్లగొండలోని క్లాక్‌టవర్ వద్ద నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో గుండగాని రాములు గౌడ్, గుండగాని దుర్గయ్య, మల్లెపాక రాములు, గుడిపాటి వీరయ్య, ఉప్పుల నాగమల్లు పాల్గొన్నారు.

నూతనకల్ : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 21న నిర్వహించే రైతు మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గుగులోతు వస్రాం, మొగుళ్ల వెంకన్న, దేశపంగు మధు, పాతులోతు నాగు, ఉపుల వీరుయాదవ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

భూముల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

తుంగతుర్తి : సాగుకు యోగ్యం కాని భూముల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ దయానందం అన్నారు. ఆదివారం వెంపటి, గొట్టిపర్తి గ్రామాల్లో సాగుకు యోగ్యం కాని భూముల సర్వే చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీ బాలక్రిష్ణ, డీటీ కంతమయ్య, ఆర్ఐ రవీందర్ రెడ్డి, ఏఈఓ మహిత తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : సాగుకు యోగ్యం కాని భూముల సర్వేను ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఏనుబాముల గ్రామంలో నిర్వహిస్తున్న భూ సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ దివ్య, సర్వేయర్ శ్రీనివాస్, ఏఈఓ శివకుమార్ పాల్గొన్నారు.

అర్వపల్లి : తిమ్మాపురం, కోమటిపల్లి, సూర్యానాయక్‌తండా గ్రామాల్లో జరుగుతున్న రైతు భరోసా సర్వేను తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఏఓ పి.గణేష్ పరిశీలించారు. కార్యక్రమంలో గిర్దావర్ పాటి వెంకట్‌రెడ్డి, ఏఈఓ నేరెళ్ల సత్యం పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని సర్వే నంబర్ 831లో 19 ఎకరాల 38 గుంటల వ్యవసాయేతర భూమిని గుర్తించినట్లు తిరుమలగిరి తహసీల్దార్ బి.హరిప్రసాద్ తెలిపారు. ఆదివారం అధికారులు వివిధ గ్రామాల్లో వ్యవసాయేతర భూములను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఏఈఓ వెంకట్‌రెడ్డి, సర్వేయర్ జోసఫ్ పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం నూతన కమిటీ ఎన్నిక

తిరుమలగిరి : తిరుమలగిరి పట్టణ పద్మశాలీ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతకింది మురళీ, ఉపాధ్యక్షుడిగా ఏలె అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం అభిలాష్ నేత, సహాయ కార్యదర్శిగా రచ్చ శ్రీనివాస్, కోశాధికారిగా గజ్జెల ఉపేందర్, కార్యవర్గ సభ్యులుగా రాపోలు సోమనారాయణ, అక్కల రమేష్, తుమ్మ విజయ్, మిర్యాల యాదగిరి, మెతుకు సాయి, వీరస్వామి ఎన్నికయ్యారు.

క్రీడాపోటీలు ప్రారంభం

భానుపురి : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగులకు నిర్వహిస్తున్న క్రీడాపోటీలను సంఘం మండల అధ్యక్షుడు దండా శ్యాంసుందర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులకు చెస్, క్యారమ్ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి సుదగాని నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులు వి.రాములు, వి.రాంరెడ్డి, వీరయ్య, సుదర్శన్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

నాగారం : నాగారం మండల కేంద్రంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాతృమూర్తి గుంటకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం ఎస్–ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామీణ స్థాయి చెస్, క్యారమ్, స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్స్ క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూరం మణివెంకన్న, గుండగాని అంబయ్యగౌడ్, చిప్పలపల్లి చిరంజీవి, ఎల్క సైదులు, చిప్పలపల్లి సోమయ్య, సత్తయ్య, కన్నెబోయిన భద్రయ్య, కత్తుల వెంకన్న, అంజి, బాలస్వామి, పందు, అనిల్, కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

సూర్యాపేటటౌన్ : వాహనదారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం కొత్త బస్టాండ్ వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు.

మద్దిరాల : ద్విచక్ర వాహనదారులు ట్రిపుల్ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని ఎస్ఐ ఎం.వీరన్న అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని 365 జాతీయ రహదారిపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ వీరస్వామి, సిబ్బంది మీరా, సతీష్ పాల్గొన్నారు.

ఎండుతున్న చెరువులు

తుంగతుర్తి : నాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువులు నీటితో కళకళ లాడాయని, నేడు కాంగ్రెస్ పాలనలో ఎండిపోయాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం వెలుగుపల్లి రుద్రమదేవి చెరువు వద్ద కాశీతండా, జొన్నలగడ్డ తండాలకు చెందిన రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.